


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 మార్చి 2024 10 పేజీలు






# జోరుగా ఇటుక బట్టీల దందా

- నిబంధనలకు తూట్లు
- కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్న యజమానులు
- ఇటుక బట్టీల్లో బాల్యం బందీ
- లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న అధికారులు

సూర్య - సుల్తానాబాద్

చాలీచాలనీ జీతాలు చెల్లించి కార్మికుల శ్రమను ఇటుక బట్టీల యజమానులు దోచుకుంటున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. కోట్లలో వ్యాపారం.. లక్షల్లో ఆదాయం వస్తున్నా పన్ను లు వసూళ్లు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. చేతిలో బలపం పట్టి చదువు కోవాల్సిన చిన్నారులు ల్లు ఇటుకలు మోస్తూ బట్టీలోనే మగ్గిపోతున్నారు. బట్టీల వ్యాపారులు విద్యాహక్కు, కార్మిక, వాల్టా, చట్టాలను తుంగలో తొక్కుతున్నారు.



2 లో

భూ కబ్జా కేసుల్లో కొనసాగుతున్న

# అరెస్టుల పర్వం

- చింతకుంట జడ్పీటీసీ భర్త పిట్టల రవీందర్
- 7 వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్ అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- కొత్తపల్లి మాజీ తహశీల్దార్ మోహన్ రెడ్డిపై కేసు నమోదు
- ఒక రౌడీ షీటర్‌తో సహా మరొక నిందితుని రిమాండ్
- పలువురిపై కేసు నమోదు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో..












# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

- పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి
- తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అన్ని జిల్లాల్లో ఏప్రిల్ ఒకటి నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి కలెక్టర్లను (మిగతా 2లో)

నన్ను ఓడించేందుకు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

2 లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



- పొన్నం, కేటీఆర్ ఒక్కటే
- దేశమంతా మోదీ గాలి వీస్తోంది
- కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

# భూ కబ్జా కేసుల్లో కొనసాగుతున్న అరెస్టుల పర్వం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని ఆక్రమించినందుకు మంగళవారం కరీంనగర్ రూరల్ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

పామ్ రాజ్ దేవి దాస్ రావు హైదరాబాద్ మాదాపూర్ లో నివాసముంటున్నారు. వారి తండ్రి పామ్ రాజ్ గోవిందా రావు కు 1954 వ సంవత్సరం కాస్రా పహాణి ద్వారా చింతకుంట గ్రామ శివారు సర్వే నెంబర్ 106 లో ఐదు ఎకరాల 08 గుంటల భూమి ఉండేదని, అట్టి భూమిలో అందరికి అమ్ముకోగా 20 గుంటల భూమి మిగిలి ఉండేదని తెలిపాడు. ఈ 20 గుంటల భూమి ధరణి తన తండ్రి పేరే ఉండేదని పహాణి లో మాత్రం పేరు టాంపర్ అయి అక్రమంగా న్యాలమడుగు చిన్న వీరయ్య పేరు వచ్చేదని పేర్కొన్నారు. దీనిని గ్రహించిన అప్పటి సర్పంచ్ అయిన పిట్టల రవిందర్ కాజేయాలనే దుర్బుద్ధితో వీరయ్య పేరుగల మరో వ్యక్తి కుమారుడి రాజయ్య పేరు పై అప్పటి ఎమ్మార్వో మోహన్ రెడ్డి ద్వారా కుమ్మక్కై తప్పుడు విరాసత్ ద్వారా ధ్రువ పత్రాలు చేయించారని, రాజయ్య నుండి ముందుగానే నిర్ణయించుకున్న పథకం ప్రకారం గడ్డం ఆది రెడ్డి పేరున 2009 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించారని, ఆది రెడ్డి నుండి 2010 వ సంవత్సరంలో పిట్టల రవీందర్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని అట్టి భూమి తనదేనని , ఈ తప్పుడు పత్రాలు అడ్డుపెట్టుకుని దానిని దౌర్జన్యంగా , అక్రమంగా దున్నుతున్నాడని , అడ్డుగా వెళ్తే ఆ భూమి తనదేనని , ఇంకోసారి మీరు వస్తే చంపేస్తానని బెదిరింపులకు గురిచేస్తున్నాడని బాధితుడు పామ్ రాజ్ దేవి దాస్ రావు ఇచ్చిన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణలో తెలిపిన భాధితుడు వివరాలు నిజమేనని నిరూపణ అయినందున నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన మరియు సహకరించిన అప్పటి ఎమ్మార్వోతో సహా నలుగురిపై

1. పిట్టల రవీందర్.
2. గడ్డం ఆది రెడ్డి.
3. న్యాలమడుగు రాజయ్య.
4. మోహన్ రెడ్డి (అప్పటి ఎమ్మార్వో ) లపై పలు సెక్షన్ల

467, 468, 471, 409, 420, 447, 427, 341, 506, 120- b r /w 34 IPC కింద కేసు నమోదు కాగా, మాజీ చింతకుంట సర్పంచ్, ప్రస్తుత కొత్తపల్లి జెడ్పిటిసి భర్త అయిన పిట్టల రవీందర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, నిందితుడికి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారు.

## మరో కేసులో...

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం కు చెందిన వంతడపుల సంపత్ అనే వ్యక్తి తొమ్మ్రుడు నర్సింహారావు వద్ద 1998 లో ప్లాటును ఖరీదు చేసాడని, తొమ్మదురు నర్సింహారావు 1998 లో సర్వే నంబర్లయిన 159/F లో 10 గుంటలు , 161/F లో 09 గుంటలు, 162/F లో 14 గుంటలు మొత్తంగా 33 గుంటలు కరీంనగర్ జిల్లా వల్లంపహాడ్ లో గల భూమిని ఖరీదు చేసి ప్లాట్ లుగా విభజించి పలువురికి విక్రయించాడని అందులో తాను కూడా ఒక ప్లాట్ ను ఖరీదు చేసానని తెలిపాడు. ఇదిలా ఉండగా తొమ్మ్రుడు నరసింహారావు పలువురికి విక్రయించిన భూమిని అక్రమంగా విక్రయ దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకుని, తిరిగి అట్టి భూమిని కరీంనగర్ గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ హఫీజ్ కు 33 గుంటలు గుత్తాగా విక్రయించగా, అబ్దుల్ హఫీజ్ అందులో నుండి సర్వే నెంబర్ 159/F లో గల 10 గుంటల భూమిని కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన 7వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన ఆకుల ప్రకాష్ పేరిట రిజిస్ట్రేషన్ చేశాడన్నారు. తిరిగి ఇట్టి భూమిలో నుండి 03 గుంటలు , కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన ఉప్పు ఉప్పు సురేష్ కు, కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన కట్ట రమ్యలు కావాలనే దురుద్దేశంతక్కువ ధరకు కొనుగోలు చేసి అసలు విక్రయదారులైన వారిని భూమి పైకి వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

విచారణలో తెలిపిన భాధితుడు వివరాలు నిజ మేనని నిరూపణ అయినందున నకిలీ ధ్రువప త్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన మరియు సహకరించిన ఐదు గురిపై

1. తొమ్మ్రుడు నరసింహారావు
2. ఆకుల ప్రకాష్.
3. మొహమ్మద్ అబ్దుల్ హఫీజ్
4. ఉప్పు సురేష్
5. కట్ట రమ్య. లపై పలు సెక్షన్ల 467, 409, 420, 447, 341, 506, 120-B, 109 r/w% 34 ఐపీసీ, Sec 3(1), 3(2) (va) of SC ST (PoA) Amendment act% -2015 కింద కేసు నమోదు కాగా,A2 గా వున్న 7 వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన ఆకుల ప్రకాష్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, నిందితుడికి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారు.

## ఒక రౌడీ షీటర్ తో సహా మరొక నిందితుని రిమాండ్

కరీంనగర్ చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రమానికి చెందిన పంబాల శ్రీనివాస్ తీగల గుట్టపల్లిలోని కార్తికేయనగర్లో తన తండ్రి సింగరేణి ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన డబ్బుతో సర్వే నెంబర్ 233/E లో గల ప్లాట్ నెంబర్ 120/A గల 200 చదరపు గజాలు శ్రీమతి గట్టు లక్ష్మి పేరిట గల ఇంటి నివేశన స్థలాన్ని కొనుగోలు చేశారన్నారు. ఈ స్థలం లో ఇంటి నిర్మాణానికి 2022 లో మున్సిపాలిటీ ద్వారా అనుమతి పొంది నిర్మాణం మొదలు పెట్టామన్నారు. ఇదిలా ఉండగా ఒక నాడు తనవద్దకు కరీంనగర్ కాపువాడ కు చెందిన తిరుపతి విష్ణువర్ధన్ , మంద నగేష్ ,తీగలగు ట్టపల్లికి చెందిన కొమ్ము భూమయ్య లు వచ్చి ఇట్టి భూమి మంద నగేష్ తనదని , గతంలో ఈ భూమి యజమాని బద్రుద్దీన్ అని వారి నుండి మంద నగేష్ కు సాదా బైనామా ద్వారా పొందానని నకిలీ విక్రయం పత్రం కూడా చూపారన్నారు. ఇట్టి భూమి కొరకై రాకుండా ఉండాలంటే వారికి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని లేదంటే ఈ భూమి తమకు దక్కకుండా చేస్తా మని, అవసరమైతే చంపేసైనా సరే భూమి ఆక్రమి స్తామని బెది రింపులకు గురిచేశాడన్నారు. అయితే డబ్బు చెల్లించుటకు గడువు కోరిన బాధి తుడు వీరి గురించి తెలుసుకోగా వచ్చిన వ్యక్తులు రౌడీలని, తిరుపతి విష్ణువర్ధన్ అనే వ్యక్తిపై కరీంనగర్ వన్ టౌన్ లో 09 పైగా కేసులు కలవని , కొమ్ము భూమయ్య , మంద నగేష్ లు బెదిరింపులకు గురిచేశారన్నారు. వారికి భయపడి గత్యంతరం లేక 2022 డిసెంబర్ నెలలో 3.5 లక్షల రూపాయలు , 2023 జనవరిలో 75 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా , తిరిగి మరల అడగగా మరొక 75 వేల రూపాయలు మొత్తంగా 05 లక్షల రూపాయలు బాధితుడు నిందితులకు ముట్టచెప్పాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. మిగిలిన 15 లక్షల రూపాయలు కూడా ఇవ్వాల్సిందిగా అనేక మార్లు ఇబ్బందులకు గురిచేశార న్నారు. గడువు కోరిన బాధితుడు వారు చెప్పిన భూమి నిజంగానే సాదా బైనామా ద్వారా పొందాడా లేదా అని తెలుసుకోగా అంత నాటకమేనని తప్పుడు సాదా బైనామా, నకిలీ విక్రయ ఒప్పంద పత్రాలని గుర్తించాడన్నారు. అప్పటి నుండి బాధితుడిని , వారు ఎన్నిసార్లు డబ్బు అడిగిన ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేయగా ఏకంగా ఇంటికే వచ్చి మిగతా డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించగా, భయానికి లోనై, విసుగు చెందిన బాధితుడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు భాధితుడు పంబాల శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాధితుడు తెలిపిన వివరాలు నిజమేనని నిరూపణ అయినందున నకిలీ పత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలనీ, దోపిడీకి పాల్పడ్డ మరియు సహకరించిన నలుగురిపై

1. తిరుపతి విష్ణువర్ధన్, పద్మశాలివాడ,
2. కొమ్ము భూమయ్య. తీగలగుట్టపల్లి,
3. మంద నగేష్. కాపువాడ,
4. తిరుపతి నితిన్ వర్ధన్, పద్మశాలి వాడ. లపై పలు సెక్షన్ల 120-బి, 386, 467, 468, 471, 506 r/w 34 IPC కింద కేసు నమోదు కాగా, A1 తిరుపతి విష్ణువర్ధన్, A3 మంద నగేష్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, నింది తులకి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారు.

# జోరుగా ఇటుక బట్టీల దందా

వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల గ్రామం లోని ఓ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న ఓ ఇటుక బట్టీలో మైనర్ బాలికలు ఇటుకలు మోస్తూ "సూర్య" కెమెరాకు కనిపిం చారు. పొట్టచేత పట్టుకుని ఇతర రాష్ట్రాల నుంచి పేదలు ఉపాధి కోసం బట్టీల్లో పనిచే యడానికి వ్యాపారులతో ఒప్పందం కుదుర్చు కుంటారు. ఇలా ఎన్నో కుటుంబాలు వారి పిల్లలతో సహా వచ్చి పనిచేస్తు న్నారు. వీరిలో 14 సంవత్సరాలు లోపు పిల్లలతో కూడా పని చేయిస్తూ విద్యాహక్కు చట్టాన్ని విస్మరిస్తూ రాత్రింబవళ్లు పని చేయించుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకొనే నాథుడే లేడని పలువురు వాపోతున్నారు. అధికా రులు ఎప్పుడో ఓసారి నామ మాత్రంగా దాడులు జరిపి చేతులు దులుపేసు కుంటున్నారే తప్ప చర్యలు శూన్యమనే ఆరోపణలున్నాయి. కార్మిక చట్టానికి లోబడి కార్మికులకు చెల్లించాల్సిన కూలి కంటే తక్కువగా చెల్లించి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వారి శ్రమను యజమానులు దోచుకుంటున్నారు. బట్టీలల్లో పనిచేసే కార్మికులకు యజమానులు కనీసం సౌకర్యాలు కూడా కల్పించచడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నిర్వహించే ఇటుక బట్టీల వ్యాపారస్తులు పన్నులకు ఎగనామం పెడుతున్నారు. లక్షల్లో ఖర్చుచేసి కోట్లల్లో ఆదాయం సంపాదిస్తున్న వీటి నిర్వాహకులు ఆయా గ్రామపంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూ పరిరక్షణ చట్టం 129/12లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికి రాని భూముల్లో మాత్రమే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించాలి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పంటలు పండే భూముల్లో ఇటుకలు తయారు చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఇటుక బట్టీలను సందర్శించి నిబందలను విరుద్ధంగా నడిపిస్తున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

'పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా కరీంనగర్ లో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలొస్తున్నయ్. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించేం దుకు కుట్రలు చేస్తున్నయ్. స్థానిక సమస్యలపైన ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వాటి పరిష్కారంలో గత బీఆర్ఎస్తోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పార్టీ నేతలను కోరారు. నరేంద్రమోదీ వర్సెస్ రాహుల్ గాంధీ గా పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని ఇదే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. మంగళ వారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇంఛార్జీలతో బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లా డుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉంది. అన్ని సర్వే నివేదికలు ఇవే చెబుతున్నాయి. బీజేపీ గెలుపులో ప్రధాన భూమిక మీదే. పోలింగ్ నాటికి ప్రతి ఓటర్ ను 7 సార్లు కలవాలి. పోలింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టి సారిం చాలని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమక్కు రాజకీయాలను ప్రస్తావించాలి. పొన్నం, కేటీఆర్ ఒక్కటే. బండి సంజయ్ ను ఓడించడానికి ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించాలి.. కరీంనగర్ లో సర్వే చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఈసారి బీజేపీ గెలవాలని కోరుకుంటోంది. ఎందుకంటే కేంద్రంలో మోదీయే ఉండాలని భావిస్తున్నారు. దీనికితోడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు తెచ్చింది నేనే. ఈ విషయాన్ని ప్రజల్లో చర్చ ఉందని అన్నారు. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ అయ్యింది. ఎన్నికల తరువాత ఉద్యోగులకు జీతాలివ్వడమే గగనం కాబోతోంది. అప్పులకు వడ్డీ కట్టే పరిస్థితి లేదు. వీటితోపాటు ఎన్నికల హామీలు అమలు పెద్ద ఎత్తున నిధులు చాలా అవసరం. మోదీ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే తెలంగాణకు అవసరమైన నిధులు రాబట్టుకునే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది సీహెచ్.విఠల్, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు హాజరయ్యారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

(మొదటి పేజి తరువాయి)

ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటి సరఫరా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. గన్నీ సంచులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో నిర్దేశించిన సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రణాళికతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళు చేపట్టాలని సూచించారు ప్రతి మండలంలో ఏప్రిల్ ఒకటిన ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా చోట్లా ఏప్రిల్ 10 వరకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొ న్నారు. అదేవిధంగా ఆయా జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

వేసవి కాలం నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలోని గ్రామాలతోపాటు కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో తాగునీటికి ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా చూస్తున్నామని తెలిపారు అవసరం ఉన్న చోట ముందస్తు పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ వివరించారు. అవసరమైన చోట బోర్ వెల్స్, పైప్ లైన్లు ఏర్పాటు చేయడ ంతో పాటు మరమ్మతు పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, డి సి ఎస్ ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలపై దృష్టి సారించండి

**- 24/7 అత్యుత్తమ సేవలు అందించండి.. - వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోండి..**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - గుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**

వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ముఖ్యంగా సాధారణ ప్రసవాలపై దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం రామడుగు మండలం గుండి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంత మంది మహిళలు హాస్పిటల్ కు వస్తున్నారు.. మందులు అందుబాటులో ఉన్నాయా.. సేవలందిస్తున్న తీరు తో పాటు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో సకల వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఎక్కువగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. గర్భిణీలకు పోషకాహారం తీసుకునే విధానంపై అవగాహన కల్పించాలని



పేర్కొన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. రక్తహీనత నివారణకు మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణులకు యోగా, హెల్త్ డైట్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు వైద్య పరంగా సేవలు చేయడం వరమని, మెరుగైన సేవలందిస్తే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. స్టాఫ్ నర్స్, ఎంఎల్ హెచ్పీ డాక్టర్ల ను భర్తీ చేసి వైద్య సేవలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలకు పని స్థలాల్లో ఓఅర్ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. అదేవిధంగా పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్ గది, ఇన్ పేషెంట్ గది, ఫార్మసీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మందులు అందుబాటులో ఉంచు కోవాలని సిబ్బందికి సూచించారు. మందులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, గుండి పీహెచ్సి వైద్యాధికారి గ్రీష్మన్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్ఎంపి, పిఎంపి ల వైద్య సేవలు

**సూర్య, హుజురాబాద్**



గత కొన్నేళ్లుగా ఆర్ఎంపి, పిఎంపి లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందిస్తూ సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి ల అధ్యక్షులు కూచన సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సమ్మయ్యకు ఆర్ఎంపి, పిఎంపి ల అసోసియేషన్ అధ్యక్షులు పంజాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. అందరికి ఐడి కార్డులు అందజేయనున్నామని తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపి లు డాక్టర్ అని సంభోదించుకోవద్దన్నారు. బోర్డులు, క్లినిక్‌లు ఏర్పాటు చేయద్దన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. పేషెంట్ లని ప్రభుత్వ హాస్పిటల్ కి మాత్రమే రిఫర్ చేయాలని సూచించారు. క్వాలిఫైడ్ వైద్యులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సొల్లు మహేందర్, నాయకులు మాధవ రెడ్డి, కూచన తిరుపతి, శ్రీనివాస్, సదానందం, దేవేందర్, మహేష్, రమేష్, భాస్కర్, నాగరాజు, ప్రభాకర్, రాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ గా మోర బధ్రేశం

**సూర్య, చొప్పదండి**



లయన్ జిల్లా 320జి 2024-2025 సంవత్సరానికి రెండవ ఉపగవర్నర్ పదవికి జరిగిన ఎన్నికల్లో చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మోర భద్రేశం భారీ మెజార్టీతో గెలుపొందారు. లయన్స్ క్లబ్ లలో గత 12 సంవత్సరాల నుండి నిరంతర సేవా దృక్పథంతో పనిచేసి అందరి హృదయాలను గెలుచుకున్న మోర భద్రేశం 320జి పరిధిలోని 103 క్లబ్ ల నుండి వచ్చిన సభ్యులు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారు. మోర భద్రేశం విజయంలో కీలకపాత్ర వహించిన చొప్పదండి లయన్స్ క్లబ్ వారు మోర భద్రేశం ఓటు వేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోర భద్రేశంని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, సెక్రటరీ దూస రాము ,కోశాధికారి మామిడి రాజేష్ పవార్, లయన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సభ్యులు లయన్ కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మికాంతం, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ చింతల రవి, తౌడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపెల్లి నరేష్, లయన్ సభ్యులు తౌడుపునూరి సత్యనారాయణ,అప్పిడి అనంత రెడ్డి, సిరిపురం రాజు, తాటి పెల్లి శివ కుమార్, లయన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సిరిసేడులో సిఐఎస్ఎఫ్ బలగాలతో పోలీసుల ఫ్లాగ్ మర్చ్

**సూర్య, ఇల్లందకుంట**



రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎలాంటి భయాందోలనలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వారు తమ ఓటు హక్కును వినియోగించుకొనుట కోసం వారికి మేమున్నామంటూ భరోసా కల్పించడానికి కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు సిఐఎస్ఎఫ్, డిస్టిక్ ఫోర్సులతో ఈ ఫ్లాగ్ మర్చ్ ను నిర్వహించామని రూరల్ సీఐ కిషోర్ అన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో, వాట్సప్, ఇంస్టాగ్రామ్ లలో ఒక వ్యక్తిని, పార్టీని, మహిళలను కించపరచడం లాంటివి చేసినట్లయితే ఫార్వర్డ్ చేసిన వ్యక్తి, ఆ గ్రూపు అడ్మిన్ లపై ఎలక్షన్ కేసులు ఉంటాయని హెచ్చరించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఎలా ప్రశాంత వాతావరణంలో తమ ఓటును హక్కును వినియోగించు కున్నారో అలాగే ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడా నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, పోలీసు సిబ్బంది, సిఐఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం నేడు ఘనంగా నిర్వహించబడునని కొదుమగుళ్ళ శ్రీధరాచార్యులు, కొదుమగుళ్ళ నర్సింహాచార్యులు, ఆలయ అధికారులు పేర్కొన్నారు. (నేడు) బుధవారం విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు "నవకలశస్నపనం" నరదృష్టికి, శత్రువినాశనం, ఆయు: ఆరోగ్య అభివృద్ధికై, గ్రామ శశ్యామల అభివృద్ధికై "శీసుదర్శన లక్ష్మీనరసింహ హవనం" పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి జరుగునని, గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవం, మహా అన్నదానం" సాయంత్రం రథోత్సవం (ఊరేగింపు) జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని శ్రీసీతారామ చంద్రస్వామి హనుమత్ కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## వైభవంగా దేవతామూర్తుల ఊరేగింపు





**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ రాజరాజేశ్వరీ స్వామి ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా విగ్రహ ప్రతిష్ట దేవత మూర్తుల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితుడు బ్రహ్మశ్రీ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం గోపూజ, రుతిక్వరణం, గణపతి పూజ, యాగశాల ప్రవేశంతో పాటు జలాధివాసం, తీర్థ ప్రసాదాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూల రజిత పుల్లా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర మొగిళితో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసిన మందకృష్ణ

**సూర్య, హుజురాబాద్**



తన స్వలాభం కోసం మందకృష్ణ బిజెపికి మద్దతు ఇస్తూ మాదిగలను మోసం చేశాడని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో మందకృష్ణ పోరాటం చేసినప్పటికీ ఎన్నికల సమయంలో బిజెపికి మద్దతు ప్రకటిస్తామని చెప్పడం సరికాదని అన్నారు. బహుజనులపై ఎన్నో మాటలు చెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ సీఎం కేసీఆర్ లు మాదిగలను మోసం చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, ప్రజల మద్దతుతో 12 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన అన్నారు.

## ఆర్టీసీ కరీంనగర్- డిపో లో మజ్జిగ పాకెట్లు వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు మంగళవారం రోజున కరీంనగర్- డిపోలో మజ్జిగ పాకెట్లు కరీంనగర్-1 డిపో సిబ్బందికి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో హేడ్ కానిస్టేబుల్ లక్ష్మి రాజం, అసిస్టెంట్ మేనేజర్ నజీర్ షేక్, ఇతర డిపో సిబ్బంది పాల్గొనారు.

## పలువురు కాంగ్రెస్ లో చేరిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కమలాపూర్ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వి. ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన గౌడ సంఘ అధ్యక్షులు వడ్లకొండ సంతోష్ గౌడ్, మాల మహానాడు గ్రామ అధ్యక్షులు కోడిగుటి సంతోష్, ఇసంపల్లి సురేష్ లు చేరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య గౌడ్, పోడేటి బిక్షపతి, నాంపల్లి ప్రభాకర్, పెరుమండ్ల పరశురాములు, శివకృష్ణ, ఇంద్రసేన, దేశి ప్రవీణ్, మేకల రాజు, సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు షుగర్ ఫ్యాక్టరీ ఒక ఎన్నికల స్టంట్

**- అరవింద్ సోషల్ మీడియా యాక్టర్ - మాజీ ఎంపి కవిత హయంలోనే అభివృద్ధి - ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ నేతలకు షుగర్ ఫ్యాక్టరీ ఒక ఎన్నికల స్టంట్ అని బిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల పట్టణంలోని బిఎల్ఎన్ గార్డెన్స్ లో మంగళవారం జగిత్యాల రూరల్, అర్బన్ మండల, దేవి శ్రీ గార్డెన్స్ లో జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగరేయాలని, పార్లమెంట్ లో తెలంగాణ వాణి నీ వినిపించాలంటే బి అర్ ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ డూప్లికేట్ పార్టీలు



అని,అరచేతిలో స్వర్గం చూపే పార్టీ కాంగ్రెస్,బి అర్ ఎస్ పార్టీ నీ ఎన్నికల్లో ఎదుర్కోలేకనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. అరవింద్ ఒక సోషల్ మీడియా యాక్టర్ అని, ప్రజల చెవిలో పువ్వులు పెట్టే విధంగా జీవన్ రెడ్డి మాటలు ఉన్నాయ న్నారు. ఎంపిగా తనను గెలిపిస్తే ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఎమ్మెల్యే డా.సంజ య్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటా అన్నారు. రాజకీయం నా వృత్తి వైద్యం నా ప్రవృత్తి అని అన్నారు. వేరే పార్టీ లకు వెళ్ళే ఆలోచన లేదని,వట్టి పుకార్లు మాత్రమే అని,కెసిఆర్ నాయకత్వం లో పనిచేసి ఎంపి స్థానం గెలిపిస్తం అని అన్నారు..ప్రతి పక్ష నాయకుడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి నీ కలవడం పరిపాటి అని అన్నారు. పంటలు ఎండితే కాంగ్రెస్ ప్రభుత్వం కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు,జిల్లా పరిషత్ చైర్మన్ దావా



వసంత సురేష్,మాజీ మంత్రి రాజేశం గౌడ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పిటీసీ మహేష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి చైర్మెన్ రాధ రవీందర్ రెడ్డీ,దశరథ రెడ్డి,శీలం ప్రియాంక ప్రవీణ్, యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కత్రోజ్ గిరి,మహిళ అధ్యక్షు రాలు కచ్చు లత, మాజీ సర్పంచులు, కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు, నాయకులు,యూత్ నాయకులు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**సూర్య జగిత్యాల**



చిన్నపాటి వివాదంతో జగిత్యాల మండలం తిప్పన్నపేటలో హోళి సందర్భంగా రెండు కుటుం బాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న ఘటనలో గాయపడ్డ మహిళ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. హోళి ఆడుతుండగా ప్రకాశ్ అనే యువకుడు కోడిగుడ్డు విసరటంతో పక్కంటి రిషి ఇంటిపై పడింది. ఎందుకు వేశావని అడిగినందుకు రిషిపై ప్రకాశ్ దాడి చేశాడు. ఈ ఘర్షణంలో ప్రకాశ్ అనే యువకుడు కొడవలితో రిషి తల్లి రమపై దాడిచేయటంతో గాయాలయ్యాయి. ఆమెను కరీంనగర్ ఆస్పత్రి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే రెండు కుటుంబాల మధ్య పాత కక్షలు ఉన్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

## వేణుగోపాలస్వామి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుల్లకోట గ్రామంలో మంగళవారం వేణుగోపాల స్వామి ని , కొండాపూర్ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండపల్లి ఎంపిటిసి ఎండి బషీర్ దర్శించుకుని. ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే అంబారిపేట ఎంపీటీసీ జాడీ సుజాత రాజేశం, తోడేటి బాల్ లింగం గౌడ్, దేవి రవీందర్, పెసరి సత్తయ్య, బై కాని శంకర్, దొనకొండ శంకర్, చేన్న పోశయ్య, జూపాక నరేష్, బై కాని లచ్చయ్య, సాయిళ్ళ మహేష్, పబ్బాల రవి, తంగేళ్ల యుగేందర్, కనుకుట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## 5K రన్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయండి

**-తహసిల్దార్ ఇట్యాల కిషన్**

**సూర్య-కోరుట్ల**




కోరుట్ల పట్టణంలో బుధవారం జరగబోయే 5కే రన్ను విజయ వంతం చేయాలని తాసిల్దార్ ఇట్యా ల కిషన్ కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులు, యువ ఓటర్లు, మహిళలు, వికలాంగ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, థర్డ్ జెండర్స్ వంటి మార్జినల్ ఓటర్ల సముచితంగా పాల్గొనే విధంగా 27 న,బుధవారం5కే రన్ లో కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ లోనిబీఎల్‌వోలు, మున్సిపల్ ఆర్పీలు, రెవెన్యూ, మున్సిపల్, మండల పరిషత్ లోకల్ బాడీ అన్ని డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు, విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు అందరు ఉదయం బస్టాండ్ నుండి 8 గంటలకు ప్రారంభం అయి నంది చౌరస్తా వరకు జరిగే కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి 5Kరన్ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాల న్నారు.

## కాంగ్రెస్ లో చేరిన పద్మశాలి పట్టణ మాజీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్



**సూర్య, కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ లలిత దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన వాజీద్ లు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింహారావు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ మార్గం ప్రతాప్, పోతుగంటి శంకర్ గౌడ్, తుపాకుల బాజన్న, అవునురి కాశీరెడ్డి, పసుల కృష్ణప్రసాద్, కటుకం దివాకర్,పెంట అశోక్, అంజిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి రైతు వేదికలో రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారం ద్వారా మంగళవారం రైతులకు సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అఖిల భారత సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం ప్రధాన శాస్త్రవేత్త ఎం గోవర్ధన్ అవగాహన కల్పించారు. ఇతర అంశాలపై ఆయా విభాగాల శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రామ గోపాల వర్మ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గంగాధర్ నాయక్, అశ్విని, శ్రీహరి, అలేఖ్య, వంశీ, మాజీ సర్పంచ్ నిషాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి, గంగాధర్ గౌడ్, రజిత, ప్రవీణ్, స్వామి రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామి జాతర లో పాల్గొన్న ఎమ్మెల్సీ.



**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గల వెన్నముద్దల గండి వద్ద వెలిసిన మల్లికార్జున స్వామి,గొల్ల కేతమ్మ జాతర మహోత్సవం లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యులు,ఒగ్గు పూజారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ బీర్పూర్ మండల నాయకులు,సర్పంచులు,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ధర్మారంలో కాముడు పౌర్ణమి సందర్భంగా సర్వరోగ నివారణ మందు పంపిణి

**సూర్య కోరుట్ల రూరల్**




జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో కాముడు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాముడు పౌర్ణమి రోజు గత 40 సంవత్సరాలు నుండి సర్వరోగ నివారణ మందు పంపిని చేస్తారు. సర్వరోగ నివారణ మందు తాగడం వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా తగ్గుతాయని నమ్మకం. దాదాపు 22 వేల మంది వచ్చి మందు తీసుకోవడం జరిగిందని గ్రామ అభివృద్ధి కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ పోతర్ల బుచ్చన్న ఎంపీటీసీ సుభాష్ రెడ్డి మైపాల్ రాజు, మాజీ ఉ ప సర్పంచ్దొ దోనే రంజిత్ గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం రంగాసాగర్ గ్రామంలో మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మల కళ్యాణ మహోత్సవం, జాతర ఘనంగా నిర్వహిం చారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణిప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య, జెడ్పిటీసీ పాత పద్మ-రమేష్,తాజా మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప-రమేష్, బూట్ల మార్కండేయ, తిరుపతి,నర్సింగ్,ఓగుల అజయ్,శశిధర్, అడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 27 మార్చి 2024




## రోడ్డు వెడల్పుతో వ్యాపారస్తులకు ఇబ్బందులు

**- ఎత్తు అవుతున్న రోడ్డు - షట్టర్లు ఎత్తు పెంచుకోకపోతే నష్టం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ ప్రాంతంలో ఆర్.అండ్.బి రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కలవచర్ల నుండి సెంటినరీ కాలనీ, పన్నూరు, రత్నాపూర్, నాగేపల్లి, లద్నాపూర్ వరకు ఆర్.అండ్.బి రోడ్డు నిర్మాణం డిఎంఎఫ్టి నిధులు కేటాయించారు. దీంతో రోడ్డు వెడల్పు తో పాటు ఎత్తు పెంచుతున్నారు. రోడ్డు వెడల్పు, ఎత్తుతో వ్యాపారస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. వ్యాపారుల షటర్లు ఎత్తు తగ్గడంతో రాబోయే వర్షాకాలంలో వరద నీరు దుకాణాల్లోకి చేరే అవకాశం ఉంది. దీనికి తోడు రోడ్డు దిగి రావడానికి వినియోగదారులకు ఇబ్బంది జరిగే అవకాశాలు ఉన్నాయి. సింగరేణి ప్రాంతం



కావడంతో షట్టర్లు ఎత్తు పెంచుకునే అవకాశం ఉండదు. దీంతో తమకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు కు వ్యాపారస్తులు వినతి పత్రం అందజేశారు. రాబోయే వర్షాకాలంలో తాము ఇబ్బందులు పడకుండా, నష్టపోకుండా చూడాలని అధికారులను కోరుతు న్నారు.

**నష్టపోకుండా ఆదుకోవాలి**

**-గట్టు సంపత్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి),రామగిరి వర్తక సంఘం**



తాము నష్టపోకుండా సింగరేణి అధికారులు కనికరించాలి. రోడ్డు వెడల్పు, ఎత్తుతో షెల్టర్లు కిందికి అవుతున్నాయి. షటర్లు ఎత్తు లేపకపోతే మేము తీవ్రంగా నష్టపోతాం.

**సింగరేణి యాజమాన్యం మానుకోవాలి**

**-పర్శవేన సమ్మయ్య,టైరు కొట్టు యజమాని**



ఆర్.అండ్.బి రోడ్డు వెడల్పు, ఎత్తు స్వాగతిస్తున్నాం. ఈ రోడ్డు నిర్మాణంతో అభివృద్ధి జరుగుతుం ది. కాగా మా షేటర్లు, టేలలు రోడ్డు ఎత్తు కన్నా కిందకి అవుతున్నాయి. టేలాలు, షటర్లు ఎత్తు పెంచుకోవడానికి అనుమతినివ్వాలి.

## తాటి ఈత వనంలో మంటలు కాలి బూడిదైన 200 చెట్లు



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం జల్లారం గౌడ సంఘం సొసైటీలో తాటి ఈత వనం లో మంగళవారం మంటలు చెలరేగాయి. చందనాపూర్,సింగిరెడ్డి పల్లి, దుబ్బపల్లె మూడు గ్రామాలకు చెందిన గౌడ కుటుంబాల ఆధారమైనటువంటి సొసైటీ తాటివనంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దాదాపు 100 తాటి చెట్లు, 100 ఈత చెట్లు పూర్తిగా బూడిద అయ్యాయి. గౌడ సంఘం నాయకులు చింతల చంద్రయ్య, ముత్యాల సంతోష్, తోడేటి శీను, గట్టు శ్యామ్,సాయి కుమార్ గౌడ్, కులస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. వేసవి కాలం కావడంతో విపరీతంగా ఎండ వేడితో మంటలు ఎక్కువ కావడంతో ఫైర్ ఇంజన్ తో మంటలను ఆర్పివేశారు. తాటి వనానికి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని, గౌడ కులస్తులకు జీవనాధారమైన తాటి, ఈత వనం పూర్తిగా దగ్ధం కావడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది, వెంటనే ప్రభుత్వం గౌడ కులస్తులను ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు ప్రభుత్వాన్ని కోరారు.

## నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది మంగళవారం నగరంలో వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. రామగుండం , ఎన్టీపిసి, గోదావరిఖని చౌరస్తా ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న కర్రీ పాయింట్లు, హలీమ్ కేంద్రాల వారికి ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పించారు. థర్మాకోల్ తో తయారు చేసిన ప్లేట్లలో కూడా ఆహార పదార్థాలు వడ్డించరాదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- మండల ప్రత్యేక అధికారి జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీ మాల**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వేసవి దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీ మాల అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాలలో త్రాగు నీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాబోయే వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా మిషన్ భగీరథ నల్లాల ద్వారా ఇంటింటికి అందించాలని సూచిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్, ఆర్ డబ్ల్యూ ఎస్‌డిఈలు (ఇంట్ర, గ్రిడ్ ) పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఐఎన్టియుసి నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఐఎన్టియుసి ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఫిట్ కమిటీ ని అధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన ఫిట్ సెక్రటరీ కే.ఎన్. చారి,రామిండ్ల మనోహర్ ను మరియు నూతన ఫిట్ కమిటీ ని ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ కు ,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, మేనేజర్ రామారావు ,సేఫ్టీ అధికారి అసిఫ్ లకు పరిచయం చేయడం జరిగింది. అనంతరం ఉపాధ్యక్షులు కోట రవీందర్ మాట్లాడుతూ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఫిట్ కమిటీ ఎల్లప్పుడూ కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేస్తూ కార్మికులకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని, కొత్త కమిటీకి అధికారులు సహకరించాలని అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడు తూ మీరు కార్మికులకు, అధికారులకు అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తూ మన మైన్ ను అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి , బ్రాంచ్ సెక్రటరీలు సత్రం సమ్మయ్య, సందల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు కే ఎన్. చారీ, రామిండ్ల మనోహర్ ,బుద్ధ సదానందము,ఎల్లంకి రామారావు,మండల రమేష్, ఒడేటి చంద్రశేఖర్, దుండె రాజేందర్, బత్తుల రమేష్, వెంకటేశ్వర్లు,ఉయ్యాల కుమారస్వామి, రాళ్ల బండి రవీందర్, మడ్డి రాజకుమార్, నరేష్, కనకయ్య, నికేష్ రెడ్డి, పోరనెల తిరుపతిరెడ్డి, బండ సమ్మయ్య, అబ్దుల్ ఖాసిం, చందన, శాంతి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన సిరికొండ పోచాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సారయ్య గౌడ్ వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, నాయకులు అరేల్లీ రమేష్, సాయి కిరణ్ తదితరులున్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల వర్క్ షాపు ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఇన్ పైతాన్ జాంగో అను అంశంపై మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల వర్క్ షాపును ప్రారంభించారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ రత్నప్రియ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునికమైన లాబరేటరీ సౌకర్యాలు కల్పించబడ్డాయని కొనియాడారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ , కళాశాల డైరెక్టర్ ఏ. నవత ల సూచన మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునికమైన ల్యాబొరేటరీలు ఏర్పాటు చేసామని తెలియజేశారు. విద్యార్థులు దీర్ఘకాల వృద్ధికి ఇటువంటి వర్కు షాపులు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. తమ విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాపులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ తప్పుడు లెక్కలను సరిచేసి ఇవ్వాలి

**- ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ తప్పుడు లెక్కలను సరిచేసి ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ ఆర్జీ-2 పర్సనల్ మేనేజర్ వంశీ కి వినతి పత్రం అందచేశారు. 2018వ సంవత్సరం నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లెక్కలు ఇచ్చిన కరెక్ట్ గా లేకపోవడం వలన కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, యూనియన్ తరపున అనేకసార్లు కాంట్రాక్టు కార్మికులకు తప్పుడు లెక్కలు ఇచ్చారని సంబంధిత అధికారులకు వినతిపత్రం అందచేశామని తెలిపారు. ఈ మధ్యకాలంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ చిట్టిలు ఇవ్వడం జరిగిందని, అందులో పాత బ్యాలెన్స్ జీరో మరియు తప్పుడు లెక్కలు వచ్చినయని కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సీఎంపీఎఫ్ లెక్కలు కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే సరిచేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.బుచ్చమ్మ, కే.తిరుపతి, అక్కపాక రాయమల్లు, లక్ష్మి, రమ ,స్వరూప, ఏం.శారద, చిన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 మార్చి 2024




# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

## - ప్రతి కూలీకి 250 రూపాయలు వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి..

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు లో భాగంగా ఫిష్ బ్రిడ్ పనులను మంగళవారం డి ఆర్ డి ఏ పిడి శేషాద్రి ఏపిడి నర్సింలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఉద్దేశం ఏప్రిల్ నుండి ప్రతి కూలికి 250 రూపాయలు చెల్లించుటకు నిర్ణయించారనీ భార్యాభర్తలు జూన్ వరకు ఇద్దరు పని చేస్తే రోజుకు 500 కూలి వస్తాయని జూన్ వరకు 20వేల రూపాయల ఉపాధి పొందవచ్చనీ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వంద రోజులు నిండిన కుటుంబాలు 19 00 ఉన్నారనీ,వచ్చే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఐదువేల కుటుంబాలకు వంద రోజులు పని కల్పించేలా ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వంతో ఉందని అన్నారు. ఫిష్ బ్రీడ్ ద్వారా మత్స్యకారులు చేప పిల్లలు వేసు కోవడంతో వారి కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని. చెరువుల లో మట్టి పనుల ద్వారా కూలీలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బోయినపల్లి లో 80 మంది ఉపాధి ఈరోజు హాజరైనట్టు, మండలంలో 1400 మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నట్టు తెలిపారు. కూలీలకు అన్ని రకాలు కల్పిస్తున్న ఎంపీడీవోను



,ఏపీడిని, ఏపీవో ను డిఆర్పిడి పిడి శేషాద్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి నరసింహులు, ఎంపీడీవో జయశీల, ఏ పీ ఎం సబిత,కార్యదర్శి రాజసులోచన, సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# జగిత్యాల నుండి ఢిల్లీకి రైల్వే లైను వేయిస్తా

## - యావర్ రోడ్డు విస్తరణకు రూ.100 కోట్లయినా కేటాయిస్తా

## -ఎంపీ గా కొట్లాడే అవకాశం ఇవ్వండి - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

తనను ఎంపిగా గెలిపిస్తే జగిత్యాల నుండి ఢిల్లీకి రైల్వే లైను వేయిస్తా అని, జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణకు అవసరం అయితే రూ. 100 కోట్లయినా కేటాయిస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణం లోని అంగడిబజార్లోని జగిత్యాల మున్సిపాలిటీ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ నివాసంలో మంగళవారం పద్మశాలి సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి చేయి చేయి కలువండి.. నా ప్రతి విజయంలో జగిత్యాల పట్టణ ప్రజల మద్దతు ఉందని గుర్తు చేసుకున్నారు. తాను జగిత్యాల మున్సిపాలిటీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని దృష్టికి తీసుకెళ్లడంతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్సారెస్పీ కాలువతో ధర్మసముద్రం చెరువు నింపేలా అనుసంధానం చేసినం. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం జగిత్యాల మున్సిపాలిటీ మాత్రమే ప్రతి



ఇంటికి తాగునీరు అందించిందన్నారు.అందరిని ఒప్పించి, మెప్పించి, 40ఫీట్ల రోడ్డును యావర్ రోడ్డును 60 ఫీట్లకు విస్తరించామన్నారు.కవిత ఎంపీగా, ముఖ్యమంత్రి తనయగా యావర్ రోడ్డు విస్తరణ చేపట్టే అవకాశం ఉన్నప్పటికి జగిత్యాల ఎమ్మెల్యేకు పేరు వస్తుందని పట్టించుకోలేదన్నారు. 2017లో యావర్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు చేస్తే, కాంగ్రెస్కు పేరు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ యావర్ రోడ్డు విస్తరణకు ఉత్తర్వులు జారీ చేయలేదని విమర్శించారు. డబుల్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని మూడు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని మూడుసార్లు కలిసిన, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఐదేళ్లలో కేసీఆర్ను ఎన్నిసార్లు కలిశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యయుతపార్టీ, ప్రజా సమస్యల పరిష్కారం ఎవరైనా కలిసే స్వేచ్ఛ ఉంది. మాజీ సీఎం కేసీఆర్తో చనువుగా ఉండి కూడా యావర్ రోడ్డు విస్తరణ కోసం కేవలం రూ.50కోట్లు ఎందుకు తీసుకురాలేకపోయారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. దసరా లోపల యావర్ రోడ్డు విస్తరణ చేపడుతామని భరోసా ఇచ్చారు. పరిహారం చెల్లించి, విస్తరణ చేపడుతాం.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా అభివృద్ధి ఎందుకు చేయలేదని ఎంపీ అర్వింద్ ను ప్రశ్నించారు. చక్కెర కర్మాగారం పునరుద్ధరిం చాలని చిత్తశుద్ధి ఉంటే చేసేవారని, చిత్తశుద్ధి కొరవడడంతోనే పున: ప్రారంభిం చలేదని విమర్శించారు. జగిత్యాల అభివృద్ధి జీవన్రెడ్డి తో మాత్రమే సాధ్యమని అన్నారు. కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజి చేర్మెన్స్ గిరి నాగభూషణం, దేశాయి, మాజీ చైర్ పర్సన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందయ్య, పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ కౌన్సిలర్స్ వివిధ హెూదాలో ఉన్న నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు,మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధిహామీ పనులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యం,నీడ సౌకర్యం కల్పించడంతో పాటు,ఓరెస్ ప్యాకేట్స్ పంపిణీ చేయాలని అన్నారు.అలాగే కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాపై క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు.మా సంఘం తరుపున ఉపాది హామీ కూలీల సమస్యలు తెలుసు కోవడానికి పని ప్రదేశాల దగ్గరికి వెల్లుతే కొన్ని గ్రామాల్లో మెట్లు,ఫిక్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండడం లేదని 12 గంటల వరకు ఉండి మేటి వచ్చిన తర్వాత ఫోటో అప్లోడ్ చేసిన తర్వాత కూలీలు ఇంటికి వెళ్లి పరిస్థితి దాపురిం చిందని అన్నారు.ప్రభుత్వం



ఉపాధిహామీ కూలీలకు పనికి ముందు పని అయిపో యిన తర్వాత రెండు సార్లు ఫోటో అప్లోడ్ చేసి పద్ధతిని వేనిక్కి తీసుకోవాలని,వర్షాలు లేక వ్యవసాయేతర భూములు గట్టిగా మారాయని అట్టి ప్రదేశాల్లో కొలతలు పెట్టి కూలీలతో పనులు చేయించడం వల్ల భూమి గట్టిగా ఉండడం వల్ల కొలతల ప్రకారం పనులు చేయక సరైన వేతనం పడక కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని,దీన్ని దృష్టిలో ఉంచుకుని కొలతలు లేకుండా పనులు కల్పించి కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు

## పల్లె ప్రగతి పనులను పంచాయతీ రికార్డ్ తనిఖీ చేసిన డిపిఓ

**సూర్య బోయినపల్లి**



పల్లెల అభివృద్ధి కోసం ప్రభు త్వం పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన పనులను మంగళ వారం బోయినపల్లి మండలం కొదురుపాక లో డిపిఓ వీర బుచ్చయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాములో సంబంధిత పంచాయితీ రికార్డులు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని, వేసవి మొదలు కావడంతో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఎంపీ ఓ గంగా తిలక్, పంచాయతీ కార్యదర్శి అంజలి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా ముత్తినేని వీరయ్య ఎన్నిక సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ముత్తినేని వీరయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వికలాంగుల కుటుంబాలను తన సొంత కుటుంబంగా భావిస్తూ కాంగ్రెస్ పాలనలో అమలవుతున్న పథకాలను పూర్తిస్థాయిలో ప్రతి వికలాంగుల కుటుంబాల అర్హులకు అందేలా తన వంతు సహకారం ఉంటుందని తెలియజేసినారు. త్వరలోనే రాష్ట్ర మొదటి అధికారిక పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లాకు వస్తానని హామీ ఇచ్చారు. చాలా దూరం ప్రయాణం కష్టం అని తెలిసి స్వచ్ఛందంగా అభిమానంతో వచ్చిన జగిత్యాల దివ్యాంగ మిత్రులకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నులిగొండ భాస్కర్ ,ఎర్రం నరసయ్య , దర్శనాల చంద్రయ్య , భూమయ్య ,గుమ్మడి నరసయ్య ,నాగరాజు ,రాధా, రజిత, కే నర్సయ్య, రమేష్, లక్ష్మణ్ ,మహేష్ ,అశోక్ తదితర దివ్యాంగ మిత్రులు పాల్గొన్నారు.

## కళాకారుడికి 25 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు వడ్లకొండ రవివర్మ వాళ్ల పెద్దమ్మ దేవుని రాజమ్మ మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోంద్ర వెంకన్న గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ బుర్ర కళావతి శంకర్ గౌడ్, తెలంగాణ సాంస్కృతిక సారధి, కళాకారుడు దీకొండ శ్రావణ్ లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 25 కిలోల బియ్యం అందజేశారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం

**- ఏడు కొండలవాడా వెంకటరమణ - గోవిందా గోవింద అనే నామస్మరణలతో మారుమోగిన బ్రహ్మ పుష్కరిణి**

**సూర్య ధర్మపురి:**





దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి క్షేత్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం కార్యక్రమాన్ని దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో దేవస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో స్వామి వారి షేవను మంగళ వాయిద్యముల, వేదమంత్రాల నడుమ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండగా దేవాలయ సమీపమున గల కోనేరుకు తీసుకువెళ్లారు. బ్రహ్మపుష్కరిణిలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో స్వామి వారిని ఆశీనులను చేసి కోనేరు చుట్టూ ఐదు ప్రదక్షిణలు గావించిన అనంతరం భోగమండపంలో ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన ఊయలలో స్వామి వారిని ఆశీనులను చేసి డోలోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారిపై బుక్కా గులాలు, కుంకుమ చల్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేస్తున్న గోవింద నామస్మరణతో బ్రహ్మ పుష్కరిణి ప్రాంతం పులకించిపోయింది. భక్తులు క్యూలైన్ల ద్వారా భోగమండపం లో ఆశీనులైన స్వామి వారినీ దర్శించుకున్నారు. ధర్మపురి క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కమిటీ సభ్యులు జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, స్తంభంకాడి గణేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, నాయకులు సంగి శేఖర్, మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్, కమిటీ సభ్యులు, అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



లోకసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం రోజున పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజెషన్ నిర్వహించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని మూడు సెగ్మెంట్లకు గాను మొత్తం 4544 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీ.ఓలు 1136 మంది, ఏ.పీ.ఓ లు 1136 , ఓ.పీ.ఓలు 2272 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, సంబంధిత తహశీల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సు కలిగిన తుపాకులను సరెండర్ చేయండి

**-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ.. లైసెన్సు తుపాకులు కలిగి వారు సమీపంలోని పోలీసు స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలని చెప్పుకొచ్చారు. అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడమని సీపీ హెచ్చరించారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి జూన్ 7వ తేదీన తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు

## గుండె నొప్పితో విద్యార్థి మృతి.

**సూర్య. ఇల్లంతకుంట.**



మండలంలోని కందిదికట్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న ఎల్లేంకి సాయి తేజ(14) అనే విద్యార్థి మంగళవారం పాఠశాల ప్రాంగణంలో గుండె నొప్పి తో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఉదయం పూట పాఠశాలకు వచ్చి మధ్యాహ్నం ఇంటికి వెళ్లి పాఠశాల ప్రాంగణంలో తోటి విద్యార్థుల తో కలిసి ఆటలు అడుకునేందుకు వెళ్లి ఆడుకునే దశలోనే గుండె నొప్పి రావడంతో ఒక్క సారిగా కింద పడి పోగా వెంటనే తల్లీ దండ్రులకు సమాచారం ఇవ్వగానే అంబులెన్సు లో చికిత్స నిమిత్తం తరలించగా మార్గమధ్యం లో మృతి చెందాడని తల్లీ దండ్రులు విలపిస్తూ తెలిపారు. విద్యార్థి మృతి పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

## వేధింపులకు గురి చేస్తున్న కార్యదర్శులు?

**సూర్య శంకరపట్నం**



నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వచ్చిన తర్వాత ఎస్సీ బీసీ ఎస్టీ ప్రజలు గృహ నిర్మాణం వస్తాయని ఆశతో ఉన్నారు. దీంతో శంకరపట్నం మండలంలో అన్ని గ్రామాల్లో గృహలక్ష్మి ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నా పరిస్థితి ఉంది. మరోవైపు గ్రామాలలో పది సంవత్సరాలు గడిచినప్పటికీ తండ్రి చనిపోయిన ఎడల కుమారుని పేరట ఇల్లు మార్పిడి చేయాలి కానీ ఎందుకు భిన్నంగా పరిస్థితి నెలకొంది. అధికారులు కార్యదర్శిలు అనవసరంగా ఇంటి నెంబర్ ఇవ్వక ప్రజలను తిప్పించుకుంటున్నారు. ఈ పరిస్థితి గ్రామాల్లో నెలకొంది. ఇంటి పన్ను సంవత్సరం గడవకముందే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇది పై అధికారుల ఒత్తిడి ఫలితమేనని ప్రజల ద్వారా తెలిసింది. ఇంటి పన్ను ఇవ్వని వారిని అనేక రకాలుగా మానసికంగా ఒత్తిడి చేస్తున్నారు. డిమాండ్ రిజిస్టర్లో ఒక ఇంటి నెంబరు గ్రామపంచాయతీ ఇంటి పన్ను రసీదు బుక్ లో ఫోన్ నెంబరు రాస్తున్నారు. కానీ భిన్న నెంబర్లు ఉండవద్దు. కాచాపూర్, గద్దపాక, మెట్టుపల్లి, తాడికల్, అంబాల పూర్, చింతగుట్ట, కరీంపేట్, తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి ఉన్నట్లుగా పలువురు ఇబ్బందులకు గురవుతున్నారు. నువ్వు తన గృహ నిర్మాణం కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే త్వరగా ఇంటి నెంబర్ ఇవ్వకుంటే ఆన్లైన్ పేరట జాప్యం చేస్తున్నారు. ఇంటి యజమానులు ఇంటి నెంబర్ కోసం డబ్బులు ఇస్తే కానీ కార్యదర్శులు ఇంటి పత్రాలను ఆన్లైన్ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి ఐక్యంగా ఈ సమస్యలకు పరిష్కారాన్ని కృషి చేయాలని కానీ వీరి మధ్య అనైక్యత వల్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా నెలకొంది.

## పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు తాకుతున్న హరితహారం మొక్కలు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెట్లు పెట్టడం జరిగింది ఇది కాస్త పెద్ద పెరిగి విద్యుత్ తీగలకు తాకే పరిస్థితి ఉన్నది. అందాలపల్లి, కాచాపూర్, తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది చెట్లు పెద్ద పెరిగి కరెంటు స్తంభాలకు తాకే స్థితిలో ఉన్నప్పుడు రైతులు పొలాల కాడికి పోవాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది అయితే ఈ చెట్లను సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు రైతులంతా ఏకమై చెట్లను నరికి వేశారు. దీంతో పోలీసులు అందాల పల్లిలో కేసులు నమోదు చేశారు. ఈ రకంగా గ్రామీణ ప్రాంతాలు చెట్లు పెరుగుతున్నాయి. కానీ సంబంధిత మండల అధికారులు ఏపీవో ఏమాత్రం ప్రభుత్వం కోట్ల రూపాయలతో ఖర్చు పెట్టి హరితహారం మొక్కలు పెంచే విధంగా ప్రభుత్వం చెట్లను శ్రద్ధ తీసుకుంది. కానీ ఈ అధికారులు అంతంతేపనిగా ఉపాధి హామీ కూలీల హాజరుల కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు మొక్కలు నాటించారు. కానీ ఆ చెట్లు పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు తాకే పరిస్థితి నెలకొంది. నీరు లేక కొన్ని చెట్లు ఎన్ని పోయిన పరిస్థితి కూడా ఉంది.

# యాసంగికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

## - వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికా రులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బ ంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనని యమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతలననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించు కోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి మౌలిక ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్ఫాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యా న్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు,



తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పిం చాలని అన్నారు, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉం దని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో 409 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఐకేపి 133, పాక్స్ 275, మెప్మా ఒకటి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపా రు. అనంతరం సి.ఎస్. త్రాగునీటి పై సమీక్ష నిర్వహిస్తూ, వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచే యాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షి ంచాలని, ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రాగునీటి పై మాట్లాడుతూ, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళకలు చేపట్టామని, 448.36 లక్షలతో వివిధ పనులు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 3975 బోర్ వెల్స్ ఉండగా, 764 మరమ్మత్తులు చేపడుతున్నామని, 739 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. 191 పైప్లైన్ రిపేర్ గాను 163 పూర్తి అయ్యాయని, 161 పంపు సెట్స్ మరమ్మతులకు గాను 149 పూర్తి అయ్యాయని తెలిపారు. 371 మంజూరు కాగా 158 పనులు పూర్తి చేశామని, మిగతా 213 పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ ఈ వీడియో సమావేశంలో drdo సంపత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఇంట్రా ఈ ఈ, గ్రిడ్ ఈఈ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు

## - కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

## - ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ఎండిన పంటపొలాల పరిశీలన

## - రైతు ప్రభుత్వమంటూనే రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్

**సూర్య, ఇల్లంతకుంట**

కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని కరీంనగర్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని రహీంఖాన్ పేట గ్రామంలో సాగు నీరు అందక ఎండిన వరి పంటలను కరీంనగర్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, రాజన్న సిరిసిల్ల జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,కరీంనగర్ జడ్పి మాజీ చైర్మన్ తుల ఉమ లు కలిసి పరిశీలించారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఎకరాకు ?25వేల పంట నష్ట పరిహారం అందించాలనిడిమాండ్ చేశారు.రైతులు అన్నమో రామచంద్ర అంటున్న ప్రభుత్వానికి కనికరం లేదన్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే ప్రజా ఉద్యమానికి సిద్ధం అని తేల్చి చెప్పారు.రైతులు సచ్చిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంపై రైతుల బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ,యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మేడిగడ్డ వద్ద గోదావరి నదిలో రోజుకు 5000ల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్న కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్ మూడు పిల్లర్లు కుంగితే దానిని సాకుగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి , సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు ?500 బోనస్ ఇవ్వాలని అన్నారు. రైతుభరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు ?15000ల సాయం, ?2లక్షల రుణమాఫీ చేయాలని అన్నా రు.



రైతులను కన్నీరు పెట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండ వన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,మాజీ ఎంపిపి వొల్లాల ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ బిల్లవేని పర్శరాం, మాజీ ఏఎంసీ చైర్మన్ వేణురావు, అనంతగిరి ఎంపీటీసీ పర్శరాం, గుండ ముత్తయ్య,కెవిఎన్ రెడ్డి, గాదె కనకయ్య, బిల్లవేని చంద్రయ్య, కొమ్ము కనకయ్య, ఏనుగుల పర్శరాం, ఏనుగుల బుచ్చిరెడ్డి, కూస నరేష్, బిల్లవేని సాయి, ఆరే కొమురయ్య, జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్ గౌడ్, సంతోష్ రెడ్డి, ఆళ్వాల రాజేశం, రమేశ్,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి ముందుగానే అనుమతులు ఇవ్వండి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న వాటికి ఇన్ టైంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మొదటి విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది కేటాయిం పునకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సువిధ కింద ఎన్నికల ప్రచారం, సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు అనుమతి కోసం రాజకీయ పార్టీల నాయకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు అధికారులు చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. తర్వాత వాటికి సంబంధించిన అనుమతులు వెంట వెంటనే ఇన్ టైంలో ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడ జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీంతోపాటు సువిధ కింద రాని వాటికి సంబంధించిన అనుమతులపై సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ను అధికారులు అందరూ పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీపీఓ రవీందర్, డీఐఓ శివరాములు, ఎస్వో దత్తారెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.